గ్రూప్ - 2 కరెంట్ అఫైర్స్ స్పెషల్

జూన్ 2011 - జూన్ 2012

సదస్సులు

- షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్‌సీఓ) 10వ వార్షిక సదస్సు కజికిస్థాన్ రాజధాని ఆస్తానాలో జూన్ 14, 15 తేదీల్లో జరిగింది.
- ఎయిడ్స్ వ్యాధిపై జిల్లా పరిషత్ చైర్మన్లు, మేయర్ల జాతీయ సదస్సును హెచ్‌ఐవీపై ఏర్పాటైన పార్లమెంటేరియన్ల ఫోరం జూలై 4న న్యూఢిల్లీలో నిర్వహించింది.
- బ్రిక్స్ దేశాల – బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణ ఆఫ్రికా ఆరోగ్య శాఖ మంత్రుల మొదటి సమావేశం చైనాలోని బీజింగ్‌లో జూలై 11న జరిగింది.
- కామన్వెల్త్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్స్ (చోగమ్) 21వ సదస్సు అక్టోబర్ 28 నుంచి 30 వరకు ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో జరిగింది. పదకొండు మంది సభ్యులతో కూడిన ఎమినెంట్ పర్సన్స్ గ్రూప్ (ఈపీజీ) ప్రతిపాదించిన 106 సిఫార్సుల్లో 30 సిఫార్సులకు చోగమ్ ఆమోదం తెలిపింది.
- జీ–20 దేశాల రెండు రోజుల సదస్సు కేన్స్ (ఫ్రాన్స్)లో జరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు తమ విధానాలను పరస్పరం సమన్వయం చేసుకోవాలని సభ్యదేశాలు నిర్ణయించాయి. 'వృద్ధి, ఉపాధి కార్యాచరణ ప్రణాళిక'ను సదస్సు అంగీకరించింది.
- మాల్దీవుల్లోని అద్దు ద్వీపంలో 17వ సార్క్ (దక్షిణాసియా ప్రాంతీయ సహకార సమాఖ్య) సదస్సు జరిగింది. 'బిల్డింగ్ బ్రిడ్జెస్' అనే నినాదంతో నిర్వహించిన ఈ సదస్సుకు మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ నషీద్ అధ్యక్షత వహించారు. 18వ సార్క్ సదస్సుకు 2013లో నేపాల్ ఆతిథ్యం ఇవ్వనుంది. 1985లో ఏర్పడిన సార్క్‌లో బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, భూటాన్, మాల్దీవులు, నేపాల్, శ్రీలంక, అఫ్గానిస్థాన్‌లు సభ్యదేశాలు.
- ఇండోనేషియాలోని బాలిలో 19వ ఆసియాన్ సదస్సు (ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య) నవంబర్ 19న జరిగింది. బ్రూనే, కంబోడియా, ఇండోనేషియా, మలేషియా, మయన్మార్, లావోస్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాలతో 1967లో ఆసియాన్ ఏర్పాటైంది. జకర్తా (ఇండోనేషియా) ప్రధాన కేంద్రంగా పని చేస్తోంది.

- ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పు సదస్సు దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో నవంబర్ 28న ప్రారంభమై, డిసెంబర్ 12న ముగిసింది. గ్రీన్ హౌస్ ఉద్గారాల తగ్గింపు లక్ష్యంగా జరిగిన ఈ సదస్సులో దాదాపు 194 దేశాలు పాల్గొన్నాయి. క్యోటో ప్రోటోకాల్ ఒప్పందంపై ప్రధానంగా చర్చలు సాగాయి. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాల తగ్గింపు కోసం ఉద్దేశించిన రోడ్ మ్యాప్‌నకు సదస్సు అంగీకారం తెలిపింది. దీని ప్రకారం గ్రీన్ హౌస్ వాయువులను విడుదల చేసే అన్ని ప్రధాన దేశాలు వీటిని చట్టబద్ధంగా తగ్గించుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల భారత్, చైనాలు తొలిసారిగా ఈ చట్ట పరిధిలోకి వస్తాయి. 2015 నాటికి ఈ నూతన ఒప్పందం తుది రూపును సంతరించుకుంటుంది. 2020 నుంచి అమల్లోకి వస్తుంది. 1997లో క్యోటో(జపాన్) లో ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం అమలుకు నిర్ణయించిన కాలం 2012లో ముగియనుంది.
- ఇంటర్నేషనల్ ట్యాక్స్ డైలాగ్(ఐటీడీ) నాలుగో సదస్సు మూడు రోజులపాటు చెన్నైలో జరిగింది.
- భారత్ – యూరోపియన్ యూనియన్ (ఈయూ) 12వ సదస్సు ఫిబ్రవరి 10న న్యూఢిల్లీలో నిర్వహించారు. భారత్ – ఈయూలు వాణిజ్య, పెట్టుబడుల ఒప్పందాలకు సంబంధించి 2007 నుంచి చర్చలు జరుపుతున్నాయి.